# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.
DASHANEWS
.COM

శుక్రవారం 08 08 2025

సంపుటి 1 సంచిక 100

పేజీలు : 02

UDYAM /
TS-09-0148996



త్రాగుడు లేదా మత్తు పదార్థాలకు బానిసై మానలేకపోతున్నారా !
త్రాగుడు సమస్యతో భాధపడుతున్నారా !!
Reg: 701of 2025
సంకల్ప
వెల్‌నెస్ సొసైటీ
డి - అడిక్షన్ సెంటర్

మద్యపాన /మాధకద్రవ్య వ్యసన విముక్తి చికిత్స
మరియు పునరావస కేంద్రం
సెల్: 9603094580 / 9381135446 / 9666622133
SANKALPA WELLNESS SOCIETY
1st Floor, HIG Plot No.3, Above Sai Srinivasa Eye Hospital, Hill Colony, Gurudwara Road,
VANASTHALIPURAM, HYD - 70.





రేపు భువనగిరి స్వర్ణగిరి లో

## గిరిప్రదక్షిణ

ఈ నెల 9 తేదీ శనివారం రోజు శ్రవణా నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని ఉదయం 6:00 గంటలకు తెలంగాణ యాదాద్రి తిరుమలగా పేరుగాంచిన స్వర్ణగిరి దేవస్థానంలో ( భువనగిరి మానేపల్లి హిల్స్ )గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. ఆ రోజు వేకువజామున స్వర్ణగిరి దివ్య క్షేత్రాన్ని సందర్శించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. గిరి ప్రదక్షణలో పాల్గొనాలనుకునే భక్తులందరూ హిందూ సాంప్రదాయ దుస్తులతో స్వామివారి పాదాల వద్దకు చేరుకోవాలని సూచించారు.

**దశ, యాదగిరిగుట్ట**



# నల్గొండ బ్రదర్స్ చెరోదారి?

**ప్రభుత్వంతో పాటు, పార్టీ అధిష్ఠానంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్న రాజగోపాల్ రెడ్డి ..?**

**మరోవైపు మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి అండగా నిలుస్తూ..!**

**మంత్రి పదవి కాపాడుకోవడం కోసం ఒకరు ...మంత్రి పదవి రాలేదనే కోపంతో మరొకరు ...!**

దశ, నల్గొండ: తనకు మంత్రి పదవి దక్కకపోవడంపై అసంతృప్తితో ఉన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అవకాశం దొరికినప్పుడల్లా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు, పార్టీ అధిష్ఠానంపై విమర్శనాస్త్రాలు సంధిస్తూనే ఉన్నారు. మరోవైపు ఆయన సోదరుడు, మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి అండగా నిలుస్తూ.. ఆయనకు మద్దతుగా మాట్లాడుతుండటం రాజకీయవర్గాల్లో కలకలం రేపుతోంది. ఆ క్రమంలో ఈ అన్నదమ్ములు వ్యవహారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్ శిష్యులుగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన కోమటిరెడ్డి సోదరులు. కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీలో ఫైర్ బ్రాండ్స్. రాష్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్న లీడర్స్. ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శిష్యులుగా రాజకీయాల్లోకి వచ్చి నల్లగొండ జిల్లాలో తనదైన ముద్ర వేసుకున్నారు. గతంలో ఇద్దరు ఎం మాట్లాడిన ఎం చేసినా కలిసి కట్టుగా ముందుకు వెళ్ళే వారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి

..మిగతా 2వ పేజీలో →

42 శాతం ఇవ్వాలన్నది

# మా కమిట్మెంట్..

**మా పోరాటాన్ని పూర్తి చేశాం..**

**ఇక, అంతా బిజెపి చేతిలోనే..: సీఎం రేవంత్ రెడ్డి**



**దశ, న్యూఢిల్లీ:** 42 శాతం బిసి రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలోని జంతర్ మంతర్ లో చేపట్టిన ధర్నా అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలన్నది మా కమిట్మెంట్ అని.. దానికి మా ఆఖరి పోరాటాన్ని నిన్నటితో పూర్తి చేశామని అన్నారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో మా చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరన్నారు. బిసిలపై ప్రేమ ఉంటే.. కేంద్రం వెంటనే బిల్లును ఆమోదించాలన్నారు. జంతర్ మంతర్ వేదికగా మా వాయిస్ ను బలంగా వినిపించామని, బిల్లుపై ఇక బిజెపి పార్టే నిర్ణయం తీసుకోవాలన్నారు. మా కమిట్మెంట్ కు విపక్షాల సర్టిఫికెట్ అవసరం లేదని.. అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టడం బిఆర్ఎస్ నైజమని విమర్శించారు. ఒకవేళ బిసి బిల్లును కేంద్రం ఆమోదించకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచిస్తామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు.



## రెండు రోజుల్లో స్థానిక ఎన్నికలపై నిర్ణయం!

తెలంగాణ విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రతిష్టంభన నెలకొంది. గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ పెండింగ్, కేంద్రం బీసీ బిల్లుకు ఆమోదం తెలపక.పోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేనట్లేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఒకటి రెండు రోజుల్లో స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

**దశ, హైదరాబాద్:**




## రేవంత్ పేదోడు కాదు కాబట్టే పేదల కష్టం తెలియదు: మందకృష్ణ

**దశ హుజూరాబాద్, ఆగస్టు 7 :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హుజూరాబాద్‌లోని మహా గర్జన సన్నాహక సభకు హాజరయ్యారు. ఆగస్టు 13న జరగబోయే మహా గర్జన సభకు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత, ఇతర పింఛనుదారులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా, మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా పింఛనును ₹ 6,000 కు పెంచలేదని ఆరోపించారు.

## మామిండ్లవాడ లో కార్డాన్ అండ్ సెర్చ్



**దశ , హుజూరాబాద్:** చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఉండాలంటే ప్రజల సహాయ సహకారాలు అవసరమని, ఎవరైన అనుమానాస్పదంగా కనపడితే 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కరీంనగర్ జిల్లా అడిషనల్ డి సి పి వెంకటరమణ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మామిండ్లవాడ లో పోలీసులు కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. గురువారం వేకువజామునే పోలీసులు మామిండ్ల వాడ లో ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ పేపర్లను తనిఖీ చేసి సరైన ధృవ పత్రలు లేని 55 బైక్ లు, 9 ట్రాక్టర్ లు, 7 అటో లు,1 కారును స్వాధీన చేసుకున్నారు. ఈ కార్డాన్ సెర్చ్ లో కరీంనగర్ అడిషనల్ డి సి పి వెంకటరమణ, ఏ సి పి, ఆరుగురు సి ఐ లు, ఏడుగురు ఎస్సైలు 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సైబర్ మోసాలు, డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



## జేఎన్టీయూలో పాముల బెడద

జేఎన్టీయూలో పాముల కల కలం వల్ల విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. మొన్నటికు మొన్న బాలికల వసతి గృహంలో సరస్వతి వసతి గృహంలో విద్యార్థుల రూమ్ ముందు వరకు పాము రావడం జరిగింది. నిన్న కిన్నర బాయ్స్ హాస్టల్ లో ఏకంగా పాము మొదటి అంతస్తులోనీ వాష్ రూమ్ ల వరకు వచ్చాయి. ఇలానే జరిగితే విద్యార్థులకు పాములు కాటు వేస్తే విద్యార్థుల ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుంది. ఫైవ్ స్టార్ హోటల్లో ఉండే వసతులు కల్పించలేమని వైస్ ఛాన్సలర్ బాహాటంగా మాట్లాడటం వలన చీఫ్ ఇంజనీరు శ్రీనివాసులు ఇంకింత అహంకారానికి పోయి చేయాల్సిన పనినీ సైతం చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**దశ, హైదరాబాద్**

## హుజురాబాద్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

**దశ, హుజురాబాద్ :** గొప్ప సామాజిక కార్యకర్త, స్వాతంత్ర్య పోరాట వీరుడు, మాజీ ఉప ప్రధాని అయిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని హుజురాబాద్‌లోని సైదాపూర్ రహదారి సమీపంలో ఆవిష్కరించారు. జయన్న సంస్థాపక అధ్యక్షురాలు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంద కృష్ణ మాదిగ, తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఒక స్వాతంత్ర్య సమరయోధుడిగా, సమాజ సేవకుడిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్‌ల కృషి వల్లే దేశం లౌకికత్వం, సమానత్వం వైపు పయనిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రాష్ట్ర నాయకులు దయాకర్, సామాజిక కార్యకర్త రవీంద్ర రావుతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు: అమిటీ వర్సిటీ వీసీ అతుల్ చౌహాన్

**దశ, హైదరాబాద్ :** తెలంగాణ విద్యా రంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని సీఎం ఎ.రేవంత్ రెడ్డి కి అమిటీ యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ని అతుల్ చౌహాన్ కలిశారు. తెలంగాణలో అమిటీ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ఈ సందర్భంగా సీఎం కి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్స్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీతో తాము ఒప్పందం చేసుకుంటామని, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని చౌహాన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమిటీ యూనివర్సిటీ ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.


## దక్షిణాదికి చెందిన ఒక పెద్ద హీరో సారీ చెప్పాడు



**దశ, హైదరాబాద్:** మిల్కీ బ్యూటీ తమన్నా ఓవైపు సినిమాలు, మరోవైపు వెబ్ సిరీస్ లతో దూసుకుపోతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను వెల్లడించింది. చిన్న వయసులోనే తాను ఇండస్ట్రీకి వచ్చానని... కెరీర్ తొలినాళ్లలో తాను ఎన్నో ఇబ్బందులు పడ్డానని చెప్పారు. చిన్న వయసులో ఇండస్ట్రీకి రావడం వల్ల తనకు ఏమీ తెలియదని అనుకునేవారని... తన విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూసేవారని తెలిపింది. తనను అవమానించేందుకు కూడా యత్నించారని చెప్పింది. ఇండస్ట్రీకి వచ్చిన కొద్ది కాలంలోనే దక్షిణాదికి చెందిన ఒక పెద్ద స్టార్ తో నటించే అవకాశం వచ్చిందని... ఆయనతో నటించేటప్పుడు కొన్ని సన్నివేశాల్లో అసౌకర్యంగా అనిపించిందని తెలిపింది. ఇదే విషయాన్ని దర్శకనిర్మాతలకు చెప్పానని... అప్పుడు ఆ హీరో 'హీరోయిన్ ను తీసేయండి' అంటూ సెట్ లో గట్టిగా కేకలు వేశాడని చెప్పింది. అయితే, ఆ మరుసటి రోజు తనంతట తానే తన వద్దకు వచ్చి క్షమాపణలు చెప్పాడని వెల్లడించింది. తనకు కోసం వచ్చిందని... అందుకే అరిచానని చెప్పాడని తెలిపింది. తనతో అలా ప్రవర్తించినందుకు పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేశాడని చెప్పింది.

దశ
నిజం.. నిర్భయంగా..

02
శుక్రవారం
8-8-2025
WWW.
DASHANEWS
.COM



## చరిత్రలో ఈ రోజు

(వికీపీడియా:చరిత్రలో ఈ రోజు/ఆగస్టు 8 నుండి దారిమార్పు చెందింది)

**1870:** తిరుపతి వేంకటకవులలో ఒకడైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి జననం (మ.1950).(చిత్రంలో)
**1921:** ప్రముఖ వైద్యుడు మరియు పరిశోధకుడు వులిమిరి రామలింగస్వామి జననం.(మ.2001)
**1929:** ప్రముఖ రచయిత్రి పి.యశోదారెడ్డి జననం.(మ.2007)
**1936:** సుప్రసిద్ధ నటులు, నాటక కర్త మోదుకూరి జాన్సన్ జననం.(మ.1988)
**1942:** బొంబాయి లో జరిగిన భారత జాతీయ కాంగ్రెసు సమావేశాల్లో క్విట్ ఇండియా తీర్మానం ఆమోదించబడింది.
**1981:** స్విట్జర్లాండ్ దేశానికి చెందిన ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు రోజర్ ఫెడరర్ జననం.
**1987:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, కవి, బహుగ్రంథకర్త గురజాడ రాఘవశర్మ మరణం.(జ.1899)

## రిజర్వేషన్స్ -పేదరిక నిర్మూలన

పేదరికం, ఆర్థిక, సామాజికంగా
ఎన్నో అంతరాలు,అణిచివేతలు
కులపరంగా అంటరానితనం
అసమానతలు,పట్టిపీడస్తున్న

దేశానికి స్వాతంత్ర్యమొచ్చి
రాజ్యాంగం రచించబడి
హక్కులను పొందుపరిచబడి
దారిద్ర రేఖను దాటించాలని

పేదరికము నిర్ములన
సమ న్యాయం జరగాలని
కులాలను విభజించి
ఫలాలను అందించాలనె
ప్రయత్నం

ఎన్నో పథకాలు రూపొందించి
ప్రభుత్వాలు కృషి చేస్తున్న
అభివృద్ధికి నోచుకోని కొందరు
ప్రజలు
ఆమడ దూరములో కొన్ని పల్లెలు

అన్ని వర్గాలలోని
వెనుకబడిన కులాలకు,
తరగతులకు
రాజ్యాంగం ప్రకారం
అధికారాలు
హక్కులు కావాలన్న ఆకాంక్ష

పాలకులు పట్టించు కోవాలి,
నిజాలను గుర్తించి
చట్టాలను సవరించాలి, అన్ని
రంగాలలో
రిజర్వేషన్లు అమలుచేయాలి
పేదరిక నిర్మూలన జరగాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

❖ *టిపిటిఎల్ఎఫ్ సభ్యుల డిమాండ్*

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలోని, వివిధ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జె.నరసింహారావు డిమాండ్ చేశారు. గురువారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను సమగ్రంగా చర్చిస్తూ, అధికారులను, ప్రజలను చైతన్యపరిచే విధంగా ఈ కరపత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. తగిన జీతాలు లేకపోవడం, కనీస జీవన స్థాయికి లోబడి ఉపాధ్యాయులు జీవించాల్సిన దుస్థితి ఉద్యోగ భద్రత లేకుండా, ఒత్తిడిలో, అస్థిరతలో ఉపాధ్యాయులు



పని చేయాల్సిన పరిస్థితులు దాపురించాయయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎల్ఎఫ్ నాయకులు వెంకటరమణ, ఎస్, నరసయ్య, యూసుఫ్, నజీర్, యాదగిరి, ప్రవీణ్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : కడియం రామచంద్రయ్య

**దశ, తుంగతుర్తి :** బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని ఈటూరు గ్రామంలో



పెద్ద ఇంద్రపాల ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దసంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించి వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన రాములు యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దీనదయాళ్, జిల్లా కార్యదర్శి మెడబోయిన యాదగిరి, మండల కన్వీనర్ బొల్లు మల్లయ్య, ఎల్లా చారి, సాయిలు, చింటు, సురేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## కలశ స్థాపనతో ప్రారంభమైన సంతోషిమాత జన్మదిన వేడుకలు




**దశ సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో త్రయాహ్నికంగా నిర్వహిస్తున్న జన్మదిన వేడుకల్లో భాగంగా మొదటి రోజు గురువారం కలశ స్థాపనతో పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పూజా మండపంపై గణపతి పూజ పుణ్యాహవాచనం, మంటపరాధన, కంకణ ధారణ, దీక్ష వస్త్రధారణ నిర్వహించారు. ప్రత్యేకంగా జన్మదిన వేడుకల సందర్భంగా రుద్రహోమం, లలిత హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువంటి శివరామకృష్ణ శర్మ మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని నేడు ప్రత్యేకంగా వరలక్ష్మి వ్రతం తో పాటు ఉద్యాపన ఒడిబియ్యం, గోపూజ, పవళింపు సేవ, లలిత రుద్ర హోమం కార్యక్రమాలు నిర్వహించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉపకోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, అశోక లక్ష్మి, దేవాలయ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సహకారంతో భూకబ్జాకు యత్నం

❖ *న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం: బాధితుడు సురేష్ హెచ్చరిక*

**దశ హుజురాబాద్/జమ్మికుంట:** భూ కబ్జాదారుల నుండి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, తన సమస్యను పరిష్కరించకుంటే ఆత్మహత్యే శరణ్యమని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లెకు చెందిన పురేళ్ల సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణం అడ్డుకుంటున్న కబ్జాదారులకు స్థానిక రాజకీయ నాయకులు, పోలీసుల అండ ఉందని ఆయన ఆరోపించారు. ఈ విషయమై హుజురాబాద్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన తన గోడు వెళ్లబోసుకున్నారు. సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... 2012లో సురేష్ తండ్రి పురేళ్ల భద్రయ్య, పెదనాన్న పురేళ్ల రాజయ్య వద్ద మూడు గుంటల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, నాలా కన్వర్షన్, మున్సిపల్ అనుమతి, రెవెన్యూ పత్రాలు



అన్నీ తమ పేరు మీద ఉన్నాయని సురేష్ చెప్పారు. అయితే, కౌటం ప్రమీల, పార్వతి సుమన్ అనే వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి తమ ఇంటి నిర్మాణం అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమస్యపై జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్‌కి నాలుగు సార్లు ఫిర్యాదు చేసినా, అది సివిల్ తగాదా అని చెప్పి తమ దరఖాస్తును పట్టించుకోలేదని సురేష్ వాపోయారు. సీపీకి ఫిర్యాదు చేసినా, సీఐ తప్పుడు సమాచారం ఇచ్చి, తమ ప్రత్యర్థులతో తమపైనే తప్పుడు కేసు పెట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీంతో హ్యూమన్ రైట్స్ కమిషన్‌ను ఆశ్రయించగా, సీఐపై విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు సురేష్ వెల్లడించారు. తనకు, తన కుటుంబానికి న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆయన హెచ్చరించారు.

## కోటమర్తిలో ఘనంగా బోనాల పండుగ



**దశ, అడ్డగూడూర్:** మండలంలోని కోటమర్తి గ్రామంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వందలాది మంది మహిళలు బోనాలు సమర్పించారు. సంప్రదాయ వస్త్రధారణతో అలంకరించుకున్న మహిళలు, యువతులు ఊరేగింపులో భాగంగా తలపై బోనాలతో గ్రామ వీధుల్లో ఊరేగారు.ఆలయ పరిసర ప్రాంతం భక్తిమయ వాతావరణంతో మార్మోగింది. గ్రామ యువత డప్పులతో పండుగకు మరింత జోష్ తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పెద్దలు పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.

## శాలపల్లి లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

దశ, హుజూరాబాద్ : హుజూరాబాద్ మండలం, సాలుపల్లి గ్రామంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు వేముల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగెం



సత్యనారాయణ మాట్లాడుతూ... చేనేత కార్మికుల జీవితాలు బాగుపడాలని, ప్రజలందరూ చేనేత వస్త్రాలను ధరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి చిలుకమరి శ్రీనివాస్, చెల్పూర్ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు అడెపు సమ్మయ్య, జెడాల చిరంజీవి, జెడాల అశోక్, అడెపు పోచమల్లు, మహిళా నాయకురాలు బింగి రాణి, కూరపాటి రామచంద్రం, గాజంగి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ బ్రదర్స్ చెరోదారి?

మొదటి పేజీ తరువాయి..

కనిపించడం లేదనే చర్చ జరుగుతుందట. అలా అని వారిద్దరి మధ్య గొడవలు కూడా ఏమి లేవని, ఇద్దరి అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయని వారి సన్నిహితులు అంటున్నారు. అధికారంలోకి రాక ముందు పీసీసీ చీఫ్‌లపై మాటల దాడి. తెలంగాణ ఏర్పాటు తర్వాత కోమటిరెడ్డి బ్రదర్స్ తమదైన శైలిలో రాజకీయం చేశారు. కాంగ్రెస్‌లో కొనసాగుతూనే తమతమ ఎజెండాలు నడిపించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు పీసీసీ చీఫ్‌లుగా వ్యవహరించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ,రేవంత్ రెడ్డిలని ఇద్దరు వ్యతిరేకించి మాటల దాడి చేసేవారు.. తర్వాత కాంగ్రెస్‌ను కాదనుకుని రాజగోపాల్‌రెడ్డి పార్టీని వదులుకుని బయటకు వెళ్లి తిరిగొచ్చారు. కానీ ఇప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలంగా ఉంటే... మంత్రి పదవి రాని రాజగోపాల్ రెడ్డి వ్యతిరేకంగా ఉన్నారనే టాక్ కాంగ్రెస్‌లో నడుస్తోంది. సీఎం ఎవరనేది హైకమాండ్ నిర్ణయిస్తుందని రాజగోపాల్ ట్వీట్. పదేళ్లు తానే సీఎం గా ఉంటా రాసి పెట్టుకో కెసిఆర్ అంటూ పాలమూరు నుంచి సవాల్ విసిరిన రేవంత్ రెడ్డికి ఆ మరునాడే ట్వీట్ ద్వారా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు రాజగోపాల్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ, ఎవరు సీఎం అనేది పార్టీలో నిర్ణయించి హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని ట్వీట్ చేశారు. రాజగోపాల్ రెడ్డి చేసిన ట్వీట్‌ను ఎవరూ పట్టించుకోనప్పటికి... ఆయన ట్వీట్ చేసిన మర్నాడే సోదరుడు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. సీఎం రేవంత్‌పై రాజ్‌గోపాల్‌రెడ్డి అసంతృప్తి రాగం వ్యక్తం చేస్తుంటే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి సీఎంకు మద్దతుగా నిలవడం హాట్ టాపిక్‌గా మారింది. నల్లొండ జిల్లా కేంద్రంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించాక సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. తెలంగాణకు మళ్లీ మీరే సీఎం కావాలని ఆకాంక్షించారు. మరోసారి మీరు సీఎం అయ్యేందుకు గణపతి పూజతోపాటు హోమం కూడా చేశానని తన మనోగతాన్ని సీఎంతో పంచుకున్నారు మంత్రి కోమటిరెడ్టి. దీంతో అన్ని పార్టీల నేతలు కోమటిరెడ్డి బ్రదర్స్ పరస్పర వైఖరిపై చర్చించుకుంటున్నారట. అన్న ఇలా తమ్ముడు అలా మాట్లాడటం ఎవరికీ అంతు పట్టడంలేదట. అయితే సీఎం రేవంత్ కు మాత్రం కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు బలాన్ని చేకూర్చినట్లైందనే టాక్ పార్టీ నేతల్లో నడుస్తోందట. మంత్రి పదవి కాపాడుకోవడం కోసం ఒకరు మాట్లాడుతున్నారా...మంత్రి పదవి రాలేదనే కోపంతో మరొకరు మాట్లాడుతున్నారా అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో నడుస్తోందట. మొత్తంగా అన్నదమ్ములిద్దరూ విరుద్ధంగా స్పందించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి




## బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ఎందుకు జాప్యం

❖ *ధూళిపాళ ధనంజయ నాయుడు*

**దశ, తిరుమలగిరి:** ఎవరూ డిమాండ్ చేయకున్నా ఐదు శాతం లోపే ఉన్న ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను పది శాతం పెంచిన ఉత్సాహం... 56% బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఉత్సాహం చూపడం లేదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. గురువారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశానికి బీసీ హక్కుల సాధన సమితి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ బండారి కిరణ్ అధ్యక్షత వహించగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి ఎక్బాల్, మండల సిపిఐ కార్యదర్శి ఫయాజ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు మల్లయ్య, మనోజ్ లు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ఆదరించాలి.. నేతన్నలకు ఉపాధి కల్పించాలి: కడారి భిక్షం

**దశ సూర్యాపేట ప్రతినిధి :** ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలని, తద్వారా నేతన్నలకు ఉపాధి లభిస్తుందని చేనేత సహకార సంఘం సూర్యాపేట అధ్యక్షులు కడారి భిక్షం అన్నారు. చేనేత సహకార సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కడారి బిక్షం చేనేత జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం జియో ట్యాగింగ్ నెంబర్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేతసహకార సంఘం కోశాధికారి బాలెం ఎల్లయ్య, ఎలగాని యాదగిరి, ముషం వెంకట నారాయణ, గండూరి రమేష్, రాపోలు గిరీష్, జుంక నరసయ్య పలువురు చేనేత కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత కళాకారులను శాలువాలతో సన్మానించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ

**దశ, మేడ్చల్ మల్కా జిగిరి :** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజకీయాలకు ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి



రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్ పల్లి లోని సౌజన్య కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ చేతుల మీదుగా గౌతం నగర్ కు చెందిన అర్హులైన పలువురికి సీఎంఆర్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేపీసీ వెంకన్న, మేకల రామయాదవ్, బైరు అనిల్, రెబ్బ వాసు, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల మధ్య రక్షాబంధన్ వేడుకలు

**దశ, సూర్యాపేట ప్రతినిధి:** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూర్యాపేట ఎంఈఓ శేష గారి శ్రీనివాస్ గౌడ్ వివేక్ ఫౌండేషన్ అధ్యక్షులు తీకుల్ల సాయిరెడ్డి లు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని కాసరబాద రోడ్ లో గల అపూర్వ బధిరుల పాఠశాలలో వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహిచనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఫౌండషన్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, శాలువాలు అందజేయడం జరిగింది. దివ్యాంగులైన విద్యార్థులకు శ్రద్ధతో విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి, వంటవారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు కొన్ని దేశభక్తి పాటలకు



చక్కగా నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు మదనాచారి, పచ్చిపాలశ్రీనివాస్, శేరి నాగిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిపై పోలీసుల ఉక్కుపాదం

❖ *పట్టణంలో తనిఖీలు, కౌన్సిలింగ్, నాకాబందీ నిర్వహించిన పోలీసులు*

దశ, హుజూరాబాద్ : గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హుజూరాబాద్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. గురువారం సాయంత్రం హుజూరాబాద్ పట్టణంలోని అనుమానిత ప్రాంతాలు, రద్దీ



ప్రదేశాలలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.హుజూరాబాద్ పట్టణ సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో నార్కోటిక్స్ బృందం, డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానిత ప్రదేశాలను జల్లెడ పట్టారు. గంజాయి విక్రయాలు, వినియోగం జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారిలో కొంతమందికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు.